## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

● నాసిరకం సీసీ రోడ్డు పనులను అడ్డుకున్న కాలనీవాసులు



సీసీ రోడ్డును పరిశీలిస్తున్న పీఆర్ఏఈ చంద్రశేఖర్

బజార్‌హత్నూర్, మార్చి 27: బజార్‌హత్నూర్‌లోని మైసమ్మ కాలనీలో ఎన్ఆర్ ఈజీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించడం లేదని ఆ కాలనీవాసులు గురువారం పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పని ప్రదేశానికి పంచాయతీరాజ్ ఏఈ చంద్రశేఖర్ చేరుకుని సీసీ రోడ్డు నిర్మాణంలో లోకల్ వాగులోని ఇసుకతో పను లు చేపట్టడం ఎంతవరకు సమజసమని కాంట్రాక్టర్ తీరుపై మండిపడ్డారు. నాణ్యమైన ఇసుకతో పనులు ప్రారంభించాలని సూచించారు. ఆయన వెంట కాలనీవాసులు విజేందర్, సంజీవ్, విఠల్, పాండు ఉన్నారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Khanapur Branch, Dist. Jagityal** agreed to accord Loan to **Kaluva Rajendhar** S/o Posham, Age 25 Yrs, Occ: Business, R/o H.No.4-30, Dharmajipet (V) Kaddam Peddur (M), Nirmal (Dist) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **4 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

That the Residential H.No.4-30/2 admeasuring 3600.00 Sq.Fts equal to 400.00 Sq.Yds equal to 334.45 Sq.Mtrs, Tinshed plinth area 297.50 Sq.fts situated at Dharmajipet Village, Kaddam Peddur Mandal, Nirmal District, under the jurisdiction Registration District Adilabad, Revenue District Nirmal, Sub District Khanapur.

**Boundary as: East:** Open Place of Dandu Rajanna, **West:** House of Meenugu Laxmi, **North:** Open Place of Kaluva Lingavva **South:** G.P. Road.

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

# మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు



లక్ష్మణచాంద: పోలీస్ స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు



ముథోల్‌లో..



దస్తురాబాద్‌లో..

లక్ష్మణచాంద, మార్చి 27: పెండింగ్ బిల్లులు చెల్లించాలని సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో గురువారం తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా లక్ష్మణచాంద మండలంలోని మాజీ సర్పంచ్‌లను గురువారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్‌లు సురకంటి ముత్యం రెడ్డి, బుర్రి లత భూమేశ్, శంకర్, కమలకోట్ పద్మ వెంకట్ రెడ్డి ఉన్నారు.

దిలావర్‌పూర్, మార్చి 27: దిలావర్‌పూర్ మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లోని మాజీ సర్పంచ్‌లను ఎస్ఐ సంజీవ్ అధ్వర్యంలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సర్పంచ్‌ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వీరేశ్‌కుమార్, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు ఉన్నారు.

లోకేశ్వరం, మార్చి 27 : మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో మాజీ సర్పంచ్‌లె భుజంగ్ రావ్, కపిల్, సాయన్న, దిగంబర్ ఉన్నారు.

ముథోల్, మార్చి, 27 : మండలానికి చెందిన మాజీ సర్పంచ్‌లను హైదరాబాద్ వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో మాజీ సర్పంచ్‌లు రాజేందర్, రమేశ్, రాంరెడ్డి ఉన్నారు.

దస్తురాబాద్, మార్చి 27: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లను ఎస్ఐ అశోక్ అదపులోకి తీసుకొని ముందస్తు అరెస్ట్ చేశారు. మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ ఇది ప్రజాపాలన ప్రభుత్వమా..? లేక అరెస్టుల సర్కారా..? అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.

పెంబి, మార్చి 27: అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ముందస్తుగా మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్‌లు పూర్ణచందర్ గౌడ్, మహేందర్, తదితరులు ఉన్నారు.

నర్సాపూర్ (జీ), మార్చి 27 : మండలంలోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్‌లు రాథోడ్ శ్రీనివాస్, గోవింద్ రెడ్డి ఉన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరిస్తాం



చేతి పంపును పరిశీలిస్తున్న అధికారులు

తాంసి, మార్చి 27: తాంసిలోని విద్యానగర్ కాలనీలో 'భగీరథ రాక.. మంచినీటి కష్టాలు' బుధవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ప్రజలకు మంచినీరు అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం విద్యానగర్ కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని తాగునీరు అందించేలా కృషి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీవో లింగయ్య, పంచాయతీ కార్యదర్శి గంగన్న, భగీరథ అధికారులు పాల్గొన్నారు.

## నాలుగో సారి అధ్యక్షుడిగా ఎండ్రాల నగేశ్

ఎదులాపురం, మార్చి 27: ఆదిలాబాద్ బార్ అసోసియేషన్‌కు జరిగిన ఎన్నికల్లో నాలుగో సారి మళ్లీ ఎండ్రాల నగేశ్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గురువారం బార్ అసోసియేషన్ ఎన్నికల పోలింగ్ ప్రారంభం కాగా 160 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారి డేవిడ్, సహాయ ఎన్నికల అధికారులు వై వినోద్‌రెడ్డి, ఎండీ అబ్దుల్లాఖాన్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేశారు. బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎండ్రాల నగేశ్ 82 ఓట్లు సాధించి తన ప్రత్యర్థి మోహన్‌సింగ్‌పై ఎనిమిది ఓట్ల ఆధిక్యంతో నాలుగో సారి విజయం సాధించాడు. ఉపాధ్యక్షుడిగా కలీంపై చందూసింగ్ గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా డీఎస్పీ శర్మ 97 ఓట్లు సాధించి తన ప్రత్యర్థి సంతోష్‌పై విజయం సాధించారు. ఇది వరకే సంయుక్త కార్యదర్శిగా డీ మంగేశ్ కుమార్, క్రీడల కార్యదర్శిగా ముజాహిద్ హుస్సేన్, కోశాధికారిగా కొర్రి రమణయ్య, లైబ్రరీ కార్యదర్శిగా పీ అఖిలేష్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఏప్రిల్ ఒకటి నుంచి బాధ్యతలు స్వీకరించనుంది.

## రుణమాఫీపై ప్రభుత్వం మాట మార్చడం సరికాదు

ఖానాపూర్ టౌన్, మార్చి 27: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీపై మాట మార్చడం సరికాదని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, రైతు బంధు సమితి నిర్మల్ జిల్లా మాజీ డైరెక్టర్ కొక్కుల ప్రదీప్ ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ పెద్దలు రెండు లక్షలకు పైగా ఉన్న రుణాలను తాము మాఫీ చేయమని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రస్తుత ముఖ్యమంత్రి నాడు పీసీసీ అధ్యక్ష హోదాలో రెండు లక్షల రుణమాఫీ హమీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం దాటిన రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయక పోవడం విడ్డూరమన్నారు. తక్షణమే రైతులందరికి రుణమాఫీ చేయాలన్నారు.ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో సైతం ప్రజలను మభ్యపెడుతుందన్నారు.

## ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

నార్నూర్, మార్చి 27 : ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం మండల ప్రధాన కార్యదర్శి పెందోర్ సంతోష్ డిమాండ్ చేశారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా గాదిగూడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గాదిగూడ మండలంలోని గ్రామాల్లో ఉపాధ్యాయులు విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యంగా చేస్తూ..సమయ పాలన పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ జిల్లా ఉన్నతాధికారులు మారుమూల గ్రామాల్లో పర్యటిస్తూ, విద్యవ్యవస్థను మెరుగు పర్చాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఉపాధ్యక్షుడు పెందోర్ మాధు, మర్సా గంగారాం, మెస్రం గోవింద్, విజయ్, మెస్రం వామన్‌రావ్, భరత్ ఉన్నారు.

## డయాలసిస్‌పై అవగాహన

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 27: నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాల దవాఖానలోని డయాలసిస్ కేంద్రంలో గురువారం నెఫ్రాలజిస్ట్ డాక్టర్ కోమలి, డాక్టర్ సాయిప్రతిమ డయాలసిస్ రోగులకు అవగాహన కల్పించారు. వ్యాధి చికిత్స తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు అంశాలపై వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్‌సింగ్, డాక్టర్ సునీల్ కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి జీవన్, డయాలసిస్ ఇన్‌చార్జి సాయితేజ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ జేఏసీ కార్యవర్గం

ఎదులాపురం, మార్చి 27 : ఔట్ సోర్సింగ్ ఆదిలాబాద్ జేఏసీ నూతన కమిటీని వివిధ శాఖల ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు ఎన్నికైన జేఏసీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండ శ్రీను, అగ్గిమల్ల స్వామి తెలిపారు. గురువారం ఆదిలాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీకి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఔట్ సోర్సింగ్ జేఏసీ అసోసియేట్ ప్రెసిడెంట్ రాకేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా దయానంద్, పుల్లూరి రవి, ఉపాధ్యక్షులుగా స్వామి, సంతోష్, విజయ్, నరేశ్, కోశాధికారులుగా గోపాల్, అరుణ్, జాయింట్ సెక్రటరీగా రాజలక్ష్మి, లతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

గుడిహత్నూర్, మార్చి 27 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మన్నూర్ గ్రామ సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్నూర్ గ్రామంలోని జాతీయ రహదారిపై సిమెంట్ లారీ నిలిపి ఉంది. ఇచ్చోడ వైపు నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న ఐచర్(లారీ) సిమెంట్ లారీని వెనుక నుంచి ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో మల్లికార్జున్ మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ మహేందర్ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

నర్సాపూర్ (జీ), మార్చి 27 : నర్సాపూర్(జీ) మండలంలోని తురాటి ఎక్స్ రోడ్డు వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..తురాటి గ్రామానికి చెందిన బోడికరి లక్ష్మి(52) బుధవారం సాయంత్రం నిర్మల్ వెళ్లి పనులు పూర్తి చేసుకొని తిరిగి ఇంటికి ఆర్టీసీ బస్సులో వచ్చి తురాటి ఎక్స్ రోడ్డు వద్ద దిగింది. భార్యభర్తలు రోడ్డు దాటుతున్న సమయంలో కుంటాల గ్రామానికి చెందిన తోట గజేందర్ ద్విచక్రవాహనంపై అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ దంపతులను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో లక్ష్మి తలకు, కాళ్లకు చేతులకు గాయాలయ్యాయి. వెంటనే అక్కడికి చేరుకున్న స్థానికులు 108లో నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. గురువారం ఆమె భర్త నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శంకర్ తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన ఇద్దరికి జరిమానా

ఎదులాపురం, మార్చి 27 : ఈ నెల 25వ తేదీన ఆదిలాబాద్‌లోని రాంలీలా మైదానంలో కోరుట్లకు చెందిన బండి సత్యనారాయణ, అలాగే పట్టణంలోని చించారవాడకు చెందిన సల్ల రవితేజ స్థానిక డైట్ కళాశాల మైదానంలో బహిరంగంగా మద్యం తాగడంతో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దీనిపై విచారించిన ఆదిలాబాద్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుండ రామస్వామి గురువారం ఇద్దరికి రూ.600 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు వన్‌టౌన్ సీఐ బీ సునీల్ కుమార్ తెలిపారు.

## మద్యం పట్టివేత

సోన్, మార్చి 27: నిర్మల్ మండలం రాణాపూర్ గ్రామంలోని కిరాణా, బెల్టు దుకాణంలో మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు ఏఎస్పీ రాజేశ్‌మీనా, సీఐ కృష్ణ, ఏఎస్ఐ బాబారావు అక్కడికి చేరుకొని మద్యంను పట్టుకున్నారు. దాని విలువ రూ. 73,187 ఉంటుందని నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ తెలిపారు. మద్యం సీసాలను నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని తెలిపారు.

## అస్వస్థతతో వలస కూలీ మృతి

డోర్నకల్ ,మార్చి 27 : అస్వస్థతకు గురై వలస కూలీ మృతి చెందిన ఘటన డోర్నకల్ రైల్వే స్టేషన్‌లో గురువారం చోటు చేసుకుంది. వివరాలకు వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లా దుబ్బగూడేనికి చెందిన మాదై సూపారీ(45) కూలీ పనుల కోసం డోర్నకల్‌కు వచ్చాడు. గురువారం రైలు దిగి బుకింగ్ కౌంటర్ వద్ద అస్వస్థతతో ఒక్కసారిగా కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వెంట భార్య భీమ్ బాయ్, 15 నెలల కుమారుడు ఉన్నాడు. స్థానికుల సహకారంతో మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లారు.

## మనస్థాపంతో ఒకరి ఆత్మహత్య

ఉట్నూర్ రూరల్, మార్చి 27: ఉట్నూర్ మండలం శ్యాంపూర్ గ్రామానికి చెందిన భార్యభర్తలు మన్నేవార్ ద్రుపద, బాబు(45)లు కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బాబు భార్య ద్రుపద కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో ఇంటివద్ద ఉంటుంది. ఈ క్రమంలో బాబు ఆరోగ్యం బాగలేకపోవడం, ఆర్థిక పరిస్థితి బాగలేక మనస్థాపానికి గురై బాబు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతిని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మనోహర్ తెలిపారు.

## గంజాయికి దూరంగా ఉండాలి

ఇంద్రవెల్లి, మార్చి 27: గంజాయికి ప్రజలు దూరంగా ఉండాలని ఉట్నూర్ సీఐ మొగిలి అన్నారు. గురువారంఅందునాయక్‌తండా గ్రామంలో నిషేధిత గంజాయిపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ సునీల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖానాపూర్ బార్ అసోసియేషన్ కార్యవర్గం

ఖానాపూర్, మార్చి 27: ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం ఖానాపూర్ సివిల్ కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఇందులో మొత్తం 30 ఓట్లకు గాను 28 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 16 ఓట్లతో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మంత్రరాజం సురేశ్ ఎన్నికయ్యారు. కార్యదర్శిగా పీ రాజలింగం, జాయింట్ కార్యదర్శిగా కమలాకర్ ఎన్నికైనట్లు బార్ అసోసియేషన్ అధికారులు వేణుగోపాల్, షబ్బీర్ పాషా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు, ప్రముఖులు ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శంకర్

భైంసా, మార్చి 27 : భైంసా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీ శంకర్ గురువారం ఎన్నికయ్యారు. పోటీలో ఇద్దరు ఉండగా సీ శంకర్‌కు 51 ఓట్లు, మునీర్ హైమద్‌కు 8 ఓట్లు పోల్ అవ్వగా 43 ఓట్ల అధిక్యంతో శంకర్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌గా అన్వర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా కుంట కీర్తి ఎన్నికయ్యారు. పలువురు న్యాయవాదులు వీరిని అభినందించారు.

## ఉట్నూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాపురెడ్డి

ఉట్నూర్, మార్చి27: ఉట్నూర్ జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాపురెడ్డి గెలుపొందారు. బుధవారం కోర్టు ఆవరణలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్ష పదవికి సీనియర్ నాయకులు బాపురెడ్డి, జమీర్‌ఖాన్ పోటీపడగా రెండు ఓట్ల తేడాతో బాపురెడ్డి గెలుపొందాడు. అలాగే జనరల్ సెక్రటరీ పదవికి జైవంత్‌రావ్, చింతల గిరి పోటీ పడగా జైవంత్‌రావ్ గెలుపొందాడు. వైస్ ప్రెసిడెంట్‌గా జగన్, ట్రెజరర్‌గా శ్రీనివాస్, సెక్రటరీగా చీమా నాయక్, స్పోర్ట్స్ సెక్రటరీగా తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా వసంత్‌రావ్, రామారావ్ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి అశోక్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

VEHICLE FOR SALE

★On Where Conditions vehicles for Sale
AL 3718 BS IV - 2019 - TS19T7979 AL 3718
BS III - 2015 - TS02UB0767 IndusInd Bank ltd
Mancherial Branch Contact.no. 7338879680
NTK-0000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## కార్మికులకు తీవ్ర అన్యాయం

ఎదులాపురం, మార్చి 27 : కార్మికులు పోరాడి సాధించిన 42 చట్టాలను మూడు చట్టాలుగా చేసి ఏప్రిల్ 1 నుంచి అమలు చేయాలని కేంద్రంలోని బీజేపీ కుట్రలు చేస్తుందని, దీని వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ అన్నారు. గురువారం ఆదిలాబాద్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్, కార్యవర్గ సభ్యుడు గోవర్ధన్, కార్మికులు పాల్గొన్నారు.

## భర్త గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నం

ఎదులాపురం, మార్చి 27: ఇంట్లో తరచుగా గొడవల కారణంగా భార్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని బెదిరించడంతో మనస్థాపానికి గురై భర్త గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శాంతినగర్‌కు చెందిన ఉదయ్ కుమార్ (26) భార్య మౌనికతో కలిసి నివసిస్తున్నాడు. తరచుగా గొడవల కారణంగా భార్య పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తానని చెప్పడంతో భర్త మనస్థాపానికి గురై గురువారం రాత్రి మసూద్ చౌక్‌లో కత్తితో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు పోలీసులతో పాటు 108కు సమాచారం అందించారు. రిమ్స్‌లో చికిత్స పొందుతున్నట్లు వన్ టౌన్ సీఐ తెలిపారు.

## 01-04-2025, 00:00 గం.ల నుండి పిప్పల్‌వాడ టోల్ ప్లాజా (కి.మీ.180+300) వద్ద వర్తించు సవరించిన యూజర్ ఫీజు (టోల్) కు సంబంధించి బహిరంగ ప్రకటన

1. ఇందుమూలముగా సాధారణ ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా గెజిట్ నోటిఫికేసణ్ నెం.ఎస్.ఓ.698 (ఇ) తేది 11-02-2025 మరియు ఎన్.హెచ్.ఎ.ఐ. యొక్క 25.03.2025 తేదీనాటి లేఖ ద్వారా ఆమోదం పొందిన యూజర్ ఫీజు రేట్లు అనుసరించి NH44 (గతంలో NH7) యొక్క (మహారాష్ట్ర బోర్డర్-ఇస్లాంనగర్ సెక్షన్) కి.మీ.175.000 నుండి కి.మీ. 229.600 వరకు సెక్షన్ ఉపయోగించుటకు యూజర్ ఫీజు రేట్లు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో పిప్పల్‌వాడ టోల్ ప్లాజా (చైనేజ్: కి.మీ 180+300 పిప్పల్‌వాడ గ్రామం సమీపాన) వద్ద 01 ఏప్రిల్ 2025 గం|| 00:00 నుండి సవరించబడుచున్నవి.

కారిడార్ పొడవు 54.600 కి.మీ., అది రోడ్ వెడల్పులో 38.693 కి.మీ. కలిగి ఉంది, బైపాస్ పొడవు 15.315 కి.మీ. మరియు స్ట్రక్చర్స్ 0.592 కి.మీ.

(KM244+175)
పిప్పల్‌వాడ

| వాహనం రకం | ఒకసారి వెళ్ళుటకు రుసుము (రూ.) | ఒకరోజులో తిరుగు ప్రయాణం రుసుము (రూ) | ఒక నెలలో 50 సార్లు ప్రయాణం కొరకు నెలసరి ప్రయాణం రుసుము (రూ) | ప్లాజా ఉన్న జిల్లాలోని నమోదైన కమర్షియల్ వాహనములకు ప్రయాణ రుసుము (రూ) |
|---|---|---|---|---|
| కారు, జీపు, వ్యాను లేదా తేలికపాటి మోటారు వాహనం | 105 | 155 | 3420 | 50 |
| లైట్ కమర్షియల్ వాహనము, లైట్ గూడ్స్ వాహనము లేదా మిని బస్సు | 165 | 250 | 5525 | 85 |
| బస్సు లేదా ట్రక్కు (టూ యాక్సిల్) | 345 | 520 | 11580 | 175 |
| మూడు యాక్సిల్ కమర్షియల్ వాహనములు | 380 | 570 | 12635 | 190 |
| హెచ్‌సిఎం/ఇఎంవి లేదా ఎమ్ఎవి (4 నుండి 6 యాక్సిల్) | 545 | 815 | 18160 | 270 |
| అతి భారీ (ఓవర్ సైజు వాహనాలు) 7 అంతకుమించి యాక్సిల్స్ | 665 | 995 | 22110 | 330 |

**టోల్ ప్లాజా నుండి 20కి.మీ. దూరంలోపు స్థానిక నాన్ కమర్షియల్ వాహనాలకు వర్తించే నెలసరి పాస్‌రేటు రూ.350/- లుగా 2025-2026 సం.కు నిర్ణయించడమైనది.** 2.పై తెలిపిన ధరలు వీటికి వర్తించును: కారిడార్ పొడవు 54.600 కి.మీ., అది రోడ్ వెడల్పులో 38.693 కి.మీ. కలిగి ఉంది, బైపాస్ పొడవు 15.315 కి.మీ. మరియు స్ట్రక్చర్స్ 0.592 కి.మీ. స్ట్రక్చర్స్ కలిగి వుంది. 3. పైన తెలిపిన టోల్ ప్లాజా నందు ఇవ్వబడిన రాయితీ: (i) అన్ని రకముల ఫాస్టాగ్ వాహనాలకు చెల్లింపు సమయం నుండి 24 గం.లో తిరుగు ప్రయాణం (తగ్గింపు 25%), (ii) అన్ని కేటగిరీల వాహనాల కొరకు చెల్లింపు తేదీ నుండి ఒక నెలలో 50 లేదా అంతకన్నా ఎక్కువ సింగిల్ జర్నీలు (డిస్కౌంట్ 33%), (iii) టోల్ ప్లాజా నుండి 20 కి.మీల పరిధిలతో ఉన్న స్థానిక నాన్‌కమర్షియల్ వాహనాల కొరకు ఒక క్యాలెండర్ నెలకు పాస్ రూ.350/- (iv) టోల్ ప్లాజాగల జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనం (నేషనల్ పర్మిట్ కలిగిన వాహనములు మినహాయించి)(50% తగ్గింపు), 4. GSR 950 E ద్వారా 03-12-2010 తేదీనాటి ఫీ రూల్స్ సవరణలో ఇవ్వబడిన మినహాయింపు వాహనాల జాబితా. 5. అనుమతించిన లోడుకు అదనముగా లోడ్ ఉన్నట్టి వాహనం. ఎన్‌హెచ్ ఫీ రూల్స్ 2008 ప్రకారం వర్తించు రుసుము చెల్లించాలి. మరియు జాతీయ రహదారిని ఉపయోగించుకొనుటకు అదనపు లోడ్ తొలగించవలెను. 6. కన్సెషన్ అగ్రిమెంట్ తేది: 18-10-2024 కన్సెషన్ కాలవ్యవధి ప్రారంభం 14-02-2025 నుండి 2045 ముగియునను (కన్సెషన్ అగ్రిమెంట్ యొక్క నిబంధనను అనుసరించి) 7. ఫీజు నోటిఫికేషన్ తేది:11-02-2025 గెజిట్ నందు ప్రచురితమైనది.12-02-2025 తేది నాటి ఎన్.హెచ్.ఎ.ఐ. వారి లేఖ నందు కల రివైజ్డ్ రేట్లు మరియు కన్సెషన్ అగ్రిమెంట్ నందు గల నిబంధనల కొరకు http://nhtis.org వెబ్‌సైట్‌ను సందర్శించగలరు. 8. ఏదైనా విచారణ మరియు లేదా ఫిర్యాదులు/సలహాలు ఇచ్చుటకు దిగువ పేరు, చిరునామాను సంప్రదించగలరు.

| | మేనేజర్లు | IE | PIU OF NHAI |
|---|---|---|---|
| ప్రతినిధి పేరు | పిప్పల్‌వాడ టోల్ ప్లాజా SH శివకుమార్ ఆర్ముగం | ఎ.ప్రసన్న కుమార్ | శ్రీ సి.శ్రీనివాస రావు |
| చిరునామా | మెసర్స్ నార్త్ తెలంగాణ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లి.554/2 గంజాల్ గ్రామం. సోన్ (పో) నిర్మల్ (మం). ఆదిలాబాద్ జిల్లా 504105, తెలంగాణ, టోల్ ప్లాజా-3, గంజాల్ (284 కి.మీ + 975) సర్వే నెం. 553/2 & 554/2 గంజాల్ గ్రామం, సోన (పో) నిర్మల్ (మం) ఆదిలాబాద్ జిల్లా 504105, తెలంగాణ | మెసర్స్ ఆర్వీ అసోసియేట్స్, అర్కిటెక్స్ ఇంజనీర్ & కన్సలెన్సీ, ప్లాట్ నెం.144 & 145, 1వ ఫ్లోర్, దత్తాత్రేయనగర్ రోడ్. నెం.1, నిర్మల్ - 504106, తెలంగాణ | నేషనల్ హైవేస్ అథారిటి ఆఫ్ ఇండియా, రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్, కామారెడ్డి, డో.నెం.3-78/4, 2వ అంతస్తు, ఎస్సార్ పెట్రోల్‌బంక్ వద్ద, కామారెడ్డి జిల్లా. 503111, తెలంగాణ |
| మొబైల్ నం. | 9912399920 | 7995666157 | 8468-293488 |

ఎ) గెజిట్ నెం.జిఎస్ఆర్ 298 తేది15-05-2020: ఫాస్టాగ్ ఫిట్ చేయని వాహనాలు లేదా చెల్లుబాటు లేని ఫాస్టాగ్ కల వాహనాలు ఫీజు ప్లాన్ యొక్క ఫాస్టాగ్ వరుసలో ప్రవేశిస్తే సబ్‌రూల్ (2) ఆఫ్ రూల్ 4 ప్రకారం సదరు కేటగిరికి వర్తించే రేటుకు రెండు రెట్లకు సమానమైన మొత్తము రేటు చెల్లించవలెను.

## 01-04-2025, 00:00 గం.ల నుండి రోల్‌మామడ టోల్ ప్లాజా (కి.మీ.244+175) వద్ద వర్తించు సవరించిన యూజర్ ఫీజు (టోల్) కు సంబంధించి బహిరంగ ప్రకటన

1. ఇందుమూలముగా సాధారణ ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా గెజిట్ నోటిఫికేసణ్ నెం.ఎస్.ఓ.698 (ఇ) తేది 11-02-2025 మరియు ఎన్.హెచ్.ఎ.ఐ. యొక్క 25.03.2025 తేదీనాటి లేఖ ద్వారా ఆమోదం పొందిన యూజర్ ఫీజు రేట్లు అనుసరించి NH44 (గతంలో NH7) యొక్క (నాగ్‌పూర్-హైదరాబాద్ సెక్షన్) కి.మీ.229.600 నుండి కి.మీ. 282.617 వరకు సెక్షన్ ఉపయోగించుటకు యూజర్ ఫీజు రేట్లు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో రోల్‌మామడ టోల్ ప్లాజా (చైనేజ్: కి.మీ 244+175 రోల్‌మామడ గ్రామం సమీపాన) వద్ద 01 ఏప్రిల్ 2025 గం|| 00:00 నుండి సవరించబడుచున్నవి.

కారిడార్ పొడవు 53.017 కి.మీ., అది రోడ్ వెడల్పులో 21.197 కి.మీ. కలిగి ఉంది, బైపాస్ పొడవు 31.415 కి.మీ. మరియు స్ట్రక్చర్స్ 0.405 కి.మీ.

(KM244+175)
రోల్‌మామడ

| వాహనం రకం | ఒకసారి వెళ్ళుటకు రుసుము (రూ.) | ఒకరోజులో తిరుగు ప్రయాణం రుసుము (రూ) | ఒక నెలలో 50 సార్లు ప్రయాణం కొరకు నెలసరి ప్రయాణం రుసుము (రూ) | ప్లాజా ఉన్న జిల్లాలోని నమోదైన కమర్షియల్ వాహనములకు ప్రయాణ రుసుము (రూ) |
|---|---|---|---|---|
| కారు, జీపు, వ్యాను లేదా తేలికపాటి మోటారు వాహనం | 110 | 165 | 3,665 | 55 |
| లైట్ కమర్షియల్ వాహనము, లైట్ గూడ్స్ వాహనము లేదా మిని బస్సు | 180 | 265 | 5,920 | 90 |
| బస్సు లేదా ట్రక్కు (టూ యాక్సిల్) | 370 | 560 | 12,400 | 185 |
| మూడు యాక్సిల్ కమర్షియల్ వాహనములు | 405 | 610 | 13,525 | 205 |
| హెచ్‌సిఎం/ఇఎంవి లేదా ఎమ్ఎవి (4 నుండి 6 యాక్సిల్) | 585 | 875 | 19,445 | 290 |
| అతి భారీ (ఓవర్ సైజు వాహనాలు) 7 అంతకుమించి యాక్సిల్స్ | 710 | 1,065 | 23,675 | 355 |

**టోల్ ప్లాజా నుండి 20కి.మీ. దూరంలోపు స్థానిక నాన్ కమర్షియల్ వాహనాలకు వర్తించే నెలసరి పాస్‌రేటు రూ.350/- లుగా 2025-2026 సం.కు నిర్ణయించడమైనది.** 2.పై తెలిపిన ధరలు వీటికి వర్తించును: కారిడార్ పొడవు 53.017 కి.మీ., అది రోడ్ వెడల్పులో 21.197 కి.మీ. కలిగి ఉంది, బైపాస్ పొడవు 31.415 కి.మీ. మరియు స్ట్రక్చర్స్ 0.405 కి.మీ. స్ట్రక్చర్స్ కలిగి వుంది. 3. పైన తెలిపిన టోల్ ప్లాజా నందు ఇవ్వబడిన రాయితీ: (i) అన్ని రకముల ఫాస్టాగ్ వాహనాలకు చెల్లింపు సమయం నుండి 24 గం.లో తిరుగు ప్రయాణం (తగ్గింపు 25%), (ii) అన్ని కేటగిరీల వాహనాల కొరకు చెల్లింపు తేదీ నుండి ఒక నెలలో 50 లేదా అంతకన్నా ఎక్కువ సింగిల్ జర్నీలు (డిస్కౌంట్ 33%), (iii) టోల్ ప్లాజా నుండి 20 కి.మీల పరిధిలతో ఉన్న స్థానిక నాన్‌కమర్షియల్ వాహనాల కొరకు ఒక క్యాలెండర్ నెలకు పాస్ రూ.350/- (iv) టోల్ ప్లాజాగల జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనం (నేషనల్ పర్మిట్ కలిగిన వాహనములు మినహాయించి)(50% తగ్గింపు), 4. GSR 950 E ద్వారా 03-12-2010 తేదీనాటి ఫీ రూల్స్ సవరణలో ఇవ్వబడిన మినహాయింపు వాహనాల జాబితా. 5. అనుమతించిన లోడుకు అదనముగా లోడ్ ఉన్నట్టి వాహనం. ఎన్‌హెచ్ ఫీ రూల్స్ 2008 ప్రకారం వర్తించు రుసుము చెల్లించాలి. మరియు జాతీయ రహదారిని ఉపయోగించుకొనుటకు అదనపు లోడ్ తొలగించవలెను. 6. కన్సెషన్ అగ్రిమెంట్ తేది: 18-10-2024 కన్సెషన్ కాలవ్యవధి ప్రారంభం 14-02-2025 నుండి 2045 ముగియునను (కన్సెషన్ అగ్రిమెంట్ యొక్క నిబంధనను అనుసరించి) 7. ఫీజు నోటిఫికేషన్ తేది:11-02-2025 గెజిట్ నందు ప్రచురితమైనది.12-02-2025 తేది నాటి ఎన్.హెచ్.ఎ.ఐ. వారి లేఖ నందు కల రివైజ్డ్ రేట్లు మరియు కన్సెషన్ అగ్రిమెంట్ నందు గల నిబంధనల కొరకు http://nhtis.org వెబ్‌సైట్‌ను సందర్శించగలరు. 8. ఏదైనా విచారణ మరియు లేదా ఫిర్యాదులు/సలహాలు ఇచ్చుటకు దిగువ పేరు, చిరునామాను సంప్రదించగలరు.

| | మేనేజర్లు | IE | PIU OF NHAI |
|---|---|---|---|
| ప్రతినిధి పేరు | రోల్‌మామడ ప్లాజా SH ఎమ్.బాలక్రిష్ణ | ఎ.ప్రసన్న కుమార్ | శ్రీ సి.శ్రీనివాస రావు |
| చిరునామా | మెసర్స్ నార్త్ తెలంగాణ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లి.554/2 గంజాల్ గ్రామం. సోన్ (పో) నిర్మల్ (మం). ఆదిలాబాద్ జిల్లా 504105, తెలంగాణ, టోల్ ప్లాజా-3, గంజాల్ (284 కి.మీ + 975) సర్వే నెం. 553/2 & 554/2 గంజాల్ గ్రామం, సోన (పో) నిర్మల్ (మం) ఆదిలాబాద్ జిల్లా 504105, తెలంగాణ | ఆర్వీ అసోసియేట్స్, అర్కిటెక్స్ ఇంజనీర్ & కన్సలెన్సీ, ప్లాట్ నెం.144 & 145, 1వ ఫ్లోర్, దత్తాత్రేయనగర్ రోడ్. నెం.1, నిర్మల్ - 504106, తెలంగాణ | నేషనల్ హైవేస్ అథారిటి ఆఫ్ ఇండియా, రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్, కామారెడ్డి, డో.నెం.3-78/4, 2వ అంతస్తు, ఎస్సార్ పెట్రోల్‌బంక్ వద్ద, కామారెడ్డి జిల్లా. 503111, తెలంగాణ |
| ఫోన్ | 9491554648 | 7995666157 | 8468-293488 |

ఎ) గెజిట్ నెం.జిఎస్ఆర్ 298 తేది15-05-2020: ఫాస్టాగ్ ఫిట్ చేయని వాహనాలు లేదా చెల్లుబాటు లేని ఫాస్టాగ్ కల వాహనాలు ఫీజు ప్లాన్ యొక్క ఫాస్టాగ్ వరుసలో ప్రవేశిస్తే సబ్‌రూల్ (2) ఆఫ్ రూల్ 4 ప్రకారం సదరు కేటగిరికి వర్తించే రేటుకు రెండు రెట్లకు సమానమైన మొత్తము రేటు చెల్లించవలెను.

## 01-04-2025, 00:00 గం.ల నుండి గంజాల్ టోల్ ప్లాజా (కి.మీ.285+975) వద్ద వర్తించు సవరించిన యూజర్ ఫీజు (టోల్) కు సంబంధించి బహిరంగ ప్రకటన

1. ఇందుమూలముగా సాధారణ ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా గెజిట్ నోటిఫికేసణ్ నెం.ఎస్.ఓ.698 (ఇ) తేది 11-02-2025 మరియు ఎన్.హెచ్.ఎ.ఐ. యొక్క 25.03.2025 తేదీనాటి లేఖ ద్వారా ఆమోదం పొందిన యూజర్ ఫీజు రేట్లు అనుసరించి NH44 (గతంలో NH7) యొక్క (నాగ్‌పూర్-హైదరాబాద్ సెక్షన్) కి.మీ.282.617 నుండి కి.మీ. 313.507 వరకు సెక్షన్ ఉపయోగించుటకు యూజర్ ఫీజు రేట్లు తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ జిల్లాలో గంజాల్ టోల్ ప్లాజా (చైనేజ్: కి.మీ 285+975 గంజాల్ గ్రామం సమీపాన) వద్ద 01 ఏప్రిల్ 2025 గం|| 00:00 నుండి సవరించబడుచున్నవి.

కారిడార్ పొడవు 30.890 కి.మీ., అది రోడ్ వెడల్పులో 23.267 కి.మీ. కలిగి ఉంది, బైపాస్ పొడవు 6.716 కి.మీ. మరియు స్ట్రక్చర్స్ 0.907 కి.మీ.

(KM285+975)
గంజాల్

| వాహనం రకం | ఒకసారి వెళ్ళుటకు రుసుము (రూ.) | ఒకరోజులో తిరుగు ప్రయాణం రుసుము (రూ) | ఒక నెలలో 50 సార్లు ప్రయాణం కొరకు నెలసరి ప్రయాణం రుసుము (రూ) | ప్లాజా ఉన్న జిల్లాలోని నమోదైన కమర్షియల్ వాహనములకు ప్రయాణ రుసుము (రూ) |
|---|---|---|---|---|
| కారు, జీపు, వ్యాను లేదా తేలికపాటి మోటారు వాహనం | 65 | 95 | 2145 | 30 |
| లైట్ కమర్షియల్ వాహనము, లైట్ గూడ్స్ వాహనము లేదా మిని | 105 | 155 | 3470 | 50 |
| బస్సు లేదా ట్రక్కు (టూ యాక్సిల్) | 220 | 325 | 7265 | 110 |
| మూడు యాక్సిల్ కమర్షియల్ వాహనములు | 240 | 355 | 7930 | 120 |
| హెచ్‌సిఎం/ఇఎంవి లేదా ఎమ్ఎవి (4 నుండి 6 యాక్సిల్) | 340 | 515 | 11395 | 170 |
| అతి భారీ (ఓవర్ సైజు వాహనాలు) 7 అంతకుమించి యాక్సిల్స్ | 415 | 625 | 13875 | 210 |

**టోల్ ప్లాజా నుండి 20కి.మీ. దూరంలోపు స్థానిక నాన్ కమర్షియల్ వాహనాలకు వర్తించే నెలసరి పాస్‌రేటు రూ.350/- లుగా 2025-2026 సం.కు నిర్ణయించడమైనది.** 2.పై తెలిపిన ధరలు వీటికి వర్తించును: కారిడార్ లెంగ్త్ 30.890 కి.మీ. ఇందులో 23.890 కి.మీ రహదారి పొడవు మరియు 6.716 కి.మీ బైపాస్, 0.907 కి.మీ. స్ట్రక్చర్స్ కలిగి వుంది. 3. పైన తెలిపిన టోల్ ప్లాజా నందు ఇవ్వబడిన రాయితీ: (i) అన్ని రకముల ఫాస్టాగ్ వాహనాలకు చెల్లింపు సమయం నుండి 24 గం.లో తిరుగు ప్రయాణం (తగ్గింపు 25%), (ii) అన్ని కేటగిరీల వాహనాల కొరకు చెల్లింపు తేదీ నుండి ఒక నెలలో 50 లేదా అంతకన్నా ఎక్కువ సింగిల్ జర్నీలు (డిస్కౌంట్ 33%), (iii) టోల్ ప్లాజా నుండి 20 కి.మీల పరిధిలతో ఉన్న స్థానిక నాన్‌కమర్షియల్ వాహనాల కొరకు ఒక క్యాలెండర్ నెలకు పాస్ రూ.350/- (iv) టోల్ ప్లాజాగల జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనం (నేషనల్ పర్మిట్ కలిగిన వాహనములు మినహాయించి)(50% తగ్గింపు), 4. GSR 950 E ద్వారా 03.12.2010 తేదీనాటి ఫీ రూల్స్ సవరణలో ఇవ్వబడిన మినహాయింపు వాహనాల జాబితా. 5. అనుమతించిన లోడుకు అదనముగా లోడ్ ఉన్నట్టి వాహనం. ఎన్‌హెచ్ ఫీ రూల్స్ 2008 ప్రకారం వర్తించు రుసుము చెల్లించాలి. మరియు జాతీయ రహదారిని ఉపయోగించుకొనుటకు అదనపు లోడ్ తొలగించవలెను. 6. కన్సెషన్ అగ్రిమెంట్ తేది: 18-10-2024 కన్సెషన్ కాలవ్యవధి ప్రారంభం 14-02-2025 నుండి 2045 ముగియునను (కన్సెషన్ అగ్రిమెంట్ యొక్క నిబంధనను అనుసరించి). 7. ఫీజు నోటిఫికేషన్ తేది: 11.02.2025 గెజిట్ నందు ప్రచురితమైనది.12-02-2025 తేది నాటి ఎన్.హెచ్.ఎ.ఐ. వారి లేఖ నందు కల రివైజ్డ్ రేట్లు మరియు కన్సెషన్ అగ్రిమెంట్ నందు గల నిబంధనల కొరకు http://nhtis.org వెబ్‌సైట్‌ను సందర్శించగలరు. 8. ఏదైనా విచారణ మరియు లేదా ఫిర్యాదులు/ సలహాలు ఇచ్చుటకు దిగువ పేరు, చిరునామాను సంప్రదించగలరు.

| | మేనేజర్లు | IE | PIU OF NHAI |
|---|---|---|---|
| ప్రతినిధి పేరు | గంజాల్ టోల్ ప్లాజా విక్రాంత్ కులకర్ని | ఎ.ప్రసన్న కుమార్ | శ్రీ సి.శ్రీనివాస రావు |
| చిరునామా | మెసర్స్ నార్త్ తెలంగాణ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లి.554/2 గంజాల్ గ్రామం. సోన్ (పో) నిర్మల్ (మం). ఆదిలాబాద్ జిల్లా 504105, తెలంగాణ, టోల్ ప్లాజా-3, గంజాల్ (284 కి.మీ + 975) సర్వే నెం. 553/2 & 554/2 గంజాల్ గ్రామం, సోన (పో) నిర్మల్ (మం) ఆదిలాబాద్ జిల్లా 504105, తెలంగాణ | ఆర్వీ అసోసియేట్స్, అర్కిటెక్స్ ఇంజనీర్ & కన్సలెన్సీ, ప్లాట్ నెం.144 & 145, 1వ ఫ్లోర్, దత్తాత్రేయనగర్ రోడ్. నెం.1, నిర్మల్ - 504106, తెలంగాణ | నేషనల్ హైవేస్ అథారిటి ఆఫ్ ఇండియా, రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్, కామారెడ్డి, డో.నెం.3-78/4, 2వ అంతస్తు, ఎస్సార్ పెట్రోల్‌బంక్ వద్ద, కామారెడ్డి జిల్లా. 503111, తెలంగాణ |
| ఫోన్ | 7718868500 | 7995666157 | 8468-293488 |

ఎ) గెజిట్ నెం.జిఎస్ఆర్ 298 తేది15-05-2020: ఫాస్టాగ్ ఫిట్ చేయని వాహనాలు లేదా చెల్లుబాటు లేని ఫాస్టాగ్ కల వాహనాలు ఫీజు ప్లాన్ యొక్క ఫాస్టాగ్ వరుసలో ప్రవేశిస్తే సబ్‌రూల్ (2) ఆఫ్ రూల్ 4 ప్రకారం సదరు కేటగిరికి వర్తించే రేటుకు రెండు రెట్లకు సమానమైన మొత్తము రేటు చెల్లించవలెను.